బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి


పర్వతగిరి: ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అరూరి రమేశ్


పర్వతగిరి: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

● బీఆర్‌ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి

పర్వతగిరి : బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయని బీఆర్‌ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. ఈ మేరకు పర్వతగిరిలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు డప్పు చప్పుళ్లు, కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు మరింత లబ్ధి చేకూరే విధంగా ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, దీంతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ ఫలం అందుతుందని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అవగాహన రాహిత్యంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కనబడటం లేదా అని ప్రశ్నించారు. మేము చేసిన పనులు కాంగ్రెస్ వచ్చిన తర్వాత చేస్తామని చెప్పడం వారికే చెల్లిందన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని ఎత్తులు వేసిన చివరికి వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎగిరేది గులాబీ జెండా మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసిన కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


హసన్‌పర్తి: పూజలు చేస్తున్న గౌడ సంఘం సభ్యులు

అరూరి గెలుపునకు కృషి చేయాలి

బీఆర్‌ఎస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ సర్పంచ్ జడల పద్మకృష్ణ అన్నారు. ఈ మేరకు మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో సోమవారం మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో మహిళలు పాల్గొన్నారు.

ఓట్లన్నీ బీఆర్‌ఎస్‌కే..

హసన్‌పర్తి : గంపగుత్తగా ఓట్లన్నీ బీఆర్‌ఎస్ పార్టీకే వేయాలని గౌడ జేఏసీ హనుమకొండ జిల్లా కన్వీనర్ చిర్ర రాజు పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోరుతూ హసన్‌పర్తి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్‌తో కలిసి చిర్ర రాజు మాట్లాడారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న గౌడ కులస్తుల ఓట్లన్నీ అరూరి రమేశ్‌కు వేయనున్నట్లు చెప్పారు. వైన్స్ షాపుల టెండర్‌ల్లో 15శాతం రిజర్వేషన్ కల్పించినట్లు బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ అడ్వైజర్ వడ్లకొండ వేణుగోపాల్, జేఏసీ జిల్లా నాకులు అటికం రవీందర్, దేశిని రవీందర్, ఏరుకొండ రమేష్, వల్లాల గణేష్, వల్లాల యాదగిరి, వల్లాల గంగాధర్, దొనికెల సారంగపాణి, బొనగాని రఘు, బూర శ్రీధర్, సాంబయ్య, మడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


వర్ధన్నపేట: మాట్లాడుతున్న కుమారస్వామి

అరూరి రమేశ్‌కు డీఎన్‌ఎస్‌ఎస్ మద్దతు

వర్ధన్నపేట : బీఆర్‌ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి రమేశ్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం(డీఎన్‌ఎస్‌ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను పెంచుతూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణం చేసిన బీఆర్‌ఎస్‌నే దళితులు గెలిపించాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఏర్పాటు చేయడం, సచివాలయానికి అంబేడ్కర్ నామకరణం చేయడం, దళితులకు రూ.10 లక్షల ఆర్థికసాయం అందించడం తదితర సంక్షేమ ఫలాలు అందించిన బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అరూరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కంజర్ల శ్రీనివాస్, తుమ్మల కుమార్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు


నెక్కొండ: ఎన్నికల ప్రచారంలో ఓటు అడుగుతున్న అభ్యర్థి పెద్ది దంపతులు


నెక్కొండ: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

● బీఆర్‌ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది

నెక్కొండ : ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగారం, చిన్నకొర్పోలు, గుండ్రపల్లి, నెక్కొండ, పెద్దకొర్పోలు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో ప్రతి గడపకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించానన్నారు. వెనకబడిన గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు వట్టి వాగుపై బ్రిడ్జి మంజూరు, కాంట్రాక్టర్ ప్రక్రియ పూర్తయ్యిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలప్పుడే ప్రజల వద్దకు వచ్చి ఓట్లడిగే వారు కావాలా.? ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన సూచించారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపించానన్నారు. నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ యాదవ్, ఎంపీపీ జాటోట్ రమేశ్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సర్పంచ్‌లు జల్లె సుదర్శన్, మహ్మద్ మైబూబ్‌పాషా, కర్ర వెంకట్‌రెడ్డి, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జీలు చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, శీలం వెంకన్న, కేతిరెడ్డి శ్యాంరెడ్డి, సూరం రాజిరెడ్డి పాల్గొన్నారు.


ఖానాపురం: మద్దతు తెలుపుతున్న స్థానికులు


దుగ్గొండి: చాపలబండ గ్రామంలో..

పెద్దికి ఓటు అభివృద్ధికి బాట

దుగ్గొండి : బీఆర్‌ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఓటు వేస్తే అభివృద్ధికి బాటలు పడతాయని దుగ్గొండి మండల బీఆర్‌ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్ది చేసిన అభివృద్ధిని వివరిస్తూ గతంలో పనిచేసిన వారి పనివిధానాన్ని బేరీజు వేసుకుని ఓట్లు వేయాలని అభ్యర్థించారు. సర్పంచ్ ఎడెల్లి రజితఉమేష్‌రెడ్డి, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, ముత్యాల స్వామి, నాయకులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్‌రెడ్డికే మద్దతు

ఖానాపురం : అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి, అందరికి సుపరిపాలన అందించిన బీఆర్‌ఎస్ పార్టీ నర్సంపేట అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికే తమ మద్దతు అంటూ దబ్బీర్‌పేటకు చెందిన ప్రజలు ఏకగ్రీవంగా ప్రకటించారు. గ్రామానికి చెందిన మాల మహానాడు సంఘం, మాదిగ దండోరా సంఘం ఆధ్వర్యంలో పెద్దిని గెలిపిస్తామంటూ ఫ్లెక్సీల ద్వారా సంపూర్ణ మద్దతు పలికారు.

బీజేపీని గెలిపిస్తేనే సుస్థిరమైన అభివృద్ధి

● అసోం సీఎం హేమంత బిస్వాశర్మ


రోడ్‌షో నిర్వహిస్తున్న సీఎం హేమంత బిస్వాశర్మ

సంగెం: మాటతప్పిన బీఆర్‌ఎస్‌ను గద్దె దింపి బీజేపీని గెలిపిస్తే రాష్ట్రంలో అన్ని రంగాల్లో సుస్థిరమైన అభివృద్ధి జరుగుతుందని అసోం ముఖ్యమంత్రి హేమంత బిస్వాశర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించి అంబేడ్కర్ సెంటర్‌లో బీజేపీ పరకాల అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాదర్‌రావుకు మద్దతుగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై అధిక ధరలు పెట్టి ప్రజల జేబులు కత్తిరిస్తున్నారని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్ రూ 97లకే అందిస్తున్నామన్నారు. టెక్స్‌టైల్ పార్కులో ఎక్కువ కంపెనీలకు అవకాశం కల్పించి స్థానిక యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాహుల్ జీవితానికే తన తల్లి గ్యారంటీ ఇవ్వడం లేదని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలకు గ్యారంటీ లేదని ఇక ప్రజలకు ఎలా ఆరు గ్యారంటీలు ఇస్తారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ విజయచందర్‌రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, నాయకులు శ్రీనివాస్, యాదగిరిరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలోని బీజేపీ కార్యాలయం వద్ద అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన అసోం సీఎం హిమంత్ బిస్వా శర్మకు బీజేపీ నాయకులు స్వాగతం పలికారు.

అన్నదానం

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజలు, మహా అన్నదాన కార్యక్రమం సోమవారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ మేరకు ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించగా భక్తులు, దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరాణ వ్యాపార వర్తక సంఘం అధ్యక్షుడు దాసరి నర్సింహారెడ్డి, పుట్ట రామస్వామి, సోల్తి చిన్నసాంబయ్యగౌడ్, బండి వేణు, పుల్లూరి వేణు, గాదని భిక్షపతి, కార్యవర్గ సభ్యులు స్వాములకు అన్నదానం చేశారు.

ప్రజల మనిషిని ఆశీర్వదించండి

● కాంగ్రెస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి

నర్సంపేట /చెన్నారావుపేట/ ఖానాపురం : ప్రజల మనిషిగా ఉన్న తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని ప్రధాన వీధుల్లో సోమవారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాల యజమానులు, తదతరులను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. నర్సంపేట పట్టణం పదో వార్డు పోచమ్మగుడి వీధికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆర్టీసీ ఉద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌ను ఇంటికి పంపాలని దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నర్సంపేట ఆర్టీసీ డిపో ఉద్యోగులు దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన రెండు పీఆర్‌సీలను చేర్చినందుకు మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండల కేంద్రంలో దొంతి మాధవరెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ప్రజల మనిషిగా ఉన్నవాడిని చేతి గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఖానాపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన దివ్యాంగుల సంఘం బాధ్యులు సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డికి మద్దతు తెలిపారు.


నర్సంపేట: ప్రచారం నిర్వహిస్తున్న మాధవరెడ్డి

రాష్ట్రంలో అసమర్థ పాలన

నెక్కొండ : పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లుగా అసమర్థ పాలన సాగిందని, కేసీఆర్ తీరు పట్ల ప్రజానీకం తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపునకు సోమవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


ఖానాపురం: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఖానాపురం : ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్సై మాధవ్ అన్నారు.ఈ మేరకు మండలంలోని మంగళవారిపేటలో పోలీసు బలగాలు సోమవారం కవాతు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గీసుకొండ : ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరుతూ మండలంలోని బొడ్డుచింతలపల్లి, పోతరాజుపల్లి, గరీబ్‌నగర్, ఊకల్, మరియపురం గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఎస్‌ఎఫ్ బలగాలు, గీసుకొండ పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్సైలు వెంకన్న, శ్వేత, బీఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సత్యనారాయణ్ పాల్గొన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నాచినపల్లి, పొనకల్, బిక్కాజిపల్లి, రేబల్లె, శివాజీనగర్, వెంకటాపురం గ్రామాల్లో ఎస్సై పరమేశ్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు సోమవారం కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్సై పరమేశ్ మాట్లాడారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పారామిలిటరీ దళాలు వర్ధన్నపేట పట్టణంలో అంబేడ్కర్ సెంటర్ నుంచి కొత్త బస్టాండ్, వర్ధన్నపేట పిరంగిగడ్డ వరకు పోలీసు కవాతు నిర్వహించారు.స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బీఎస్‌ఎఫ్ ఫోర్స్ ట్రెయినీ ఎస్సైలు శేఖర్, అమూల్య, నవిత, అనూష, 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీదే అధికారం

● పార్టీ అభ్యర్థి కొండేటి శ్రీధర్


వర్ధన్నపేట: ప్రచారంలో మాట్లాడుతున్న కొండేటి

వర్ధన్నపేట : బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అవినీతి అక్రమాల పార్టీలని వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరు.. కేవలం బీజేపీ రాష్ట్రంలో స్వచ్ఛమైన నీతివంతమైన పాలన అందిస్తోందని ప్రజలు నమ్ముతున్నారు.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతుందని బీజేపీ వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలోని అంబేడ్కర్ నగర్, బండౌతపురం, దివిటిపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో కొండేటి శ్రీధర్ ప్రచారం నిర్వహించారు

నిరుద్యోగుల ఆత్మఘోష తగులుతుంది: బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్

నర్సంపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల ఆత్మఘోష తగులుతుందని బీజేపీ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని 22, 23, 24వార్డులలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో గెలిచిన ఏ ఎమ్మెల్యే ఏ పార్టీకి అమ్ముడుపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, నాయకులు, యువ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

మేధావులు ఓటు వేయాలి

ఖానాపురం : సమాజంలోని మేధావులంతా బాధ్యతగా ఓటు వేయాలని రాష్ట్ర కన్జ్యూమర్ ఫోరం క్యాట్ కో కార్యదర్శి గిరగాని సుదర్శన్‌గౌడ్, రాష్ట్ర స్టేట్ ఫుడ్ అడ్వైజరి మెంబర్ బెజ్జంకి ప్రభాకర్ అన్నారు.ఈ మేరకు మండలంలోని ఐనపల్లి, ఖానాపురంలో సోమవారం ఓటు హక్కుపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వచ్ఛంద సంస్థల రాష్ట్ర సమాఖ్య మహిళా ఉపాధ్యక్షురాలు వసంత, ఈగ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

చెన్నారావుపేట: దివ్యాంగులు, వృద్ధులతో పాటు ఓటు హక్కు వచ్చిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని నోడల్ ఆఫీసర్ గొట్టె శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ముక్కెర ఈశ్వర్ అన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు వాహన సౌకర్యం కోసం 25 వీల్‌చైర్లను అంగన్‌వాడీ టీచర్‌లు, వీఏఏలకు అందించడం జరిగిందన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి


నల్లబెల్లి: శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఖానాపురం: ధర్మరావుపేటలో..

జిల్లా వ్యాప్తంగా కార్తీకపౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం ఆయా మండల్లాలోని శివాలయాల్లో అర్చకులు అభిషేకాలు చేశారు. ఆలయాల ప్రాంగణాల్లో ఉసిరి వృక్షాలు, తులసి మాత వద్ద భక్తులు అఖండ దీపాలు వెలిగించారు. - సాక్షి నెట్‌వర్క్


చెన్నారావుపేటలో..


వర్ధన్నపేట: ఇల్లంద రాజరాజేశ్వరి ఆలయంలో..


సంగెంలో..

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే


పరకాల : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి


పరకాల: ప్రచారంలో భాగంగా చల్లా జ్యోతికి బొట్టుపెడుతున్న మహిళ


● బీఆర్‌ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి 'చల్లా'
● అధికారంలోకి రానున్నది బీఆర్‌ఎస్సే
● నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

పరకాల : అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని కాంగ్రెస్, బీజేపీ పగటి కలలు కంటున్నాయని, రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించేది బీఆర్‌ఎస్ పార్టీయేనని బీఆర్‌ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. డిసెంబర్ 3వ తేదీ తర్వాత కాంగ్రెస్, బీజేపీ కనిపించకుండా పోవడం ఖాయమన్నారు. టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో సొంత పార్టీ కార్యకర్తలను ఓర్వలేని రేవూరి ప్రకాశ్‌రెడ్డి.. మూడుసార్లు ఓడిపోయినా మళ్లీ ఎందుకు పోటీ చేస్తున్నారో ఆయనకే తెలియాలన్నారు. తన ఎదుగుదలను అడ్డుకున్న రేవూరికి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్, 100 పడకాల ఆస్పత్రి నిర్మాణంతో పాటు కొత్త మున్సిపల్ భవనం, రూ.13 కోట్లతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు తీసుకొచ్చి ప్రజల కోరిక నెరవేర్చిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిన పరకాల అభివృద్ధి ప్రతిపక్షాలకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ నాయకులే తన గెలుపు కోసం తిరుగుతున్నారన్న ఆయన.. 10 ఏళ్ల కాలంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణం ప్రశాంతంగా ఉందన్నారు. నియోజకవర్గంలో తాను మట్టి దందా చేస్తున్నానని ఆరోపిస్తున్నా రేవూరి ప్రకాశ్‌రెడ్డి.. తాను ప్రభుత్వ అనుమతులు తీసుకొని పనులు చేస్తున్న విషయాన్ని మరిచిపోవద్దని హితవు పలికారు. బీఆర్‌ఎస్‌లో చేరికలతో బీజేపీ ఖాళీ అవుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని, బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, నాయకులు సోదా రామకృష్ణ, నిప్పాని సత్యనారయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, పరకాల, మాదారం పీఏసీఎస్ చైర్మన్లు నాగయ్య, లింగమూర్తి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అభివృద్ధే 'చల్లా' ఎజెండా

పరకాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మూడోసారి గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి ఓటర్లను కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 4,19, 22 వార్డుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాడవాడకు తిరుగుతూ మోడల్ ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. స్థానిక మహిళ ఓటర్లు ఆమెకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలి


ఆత్మకూరు : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, సోల్తి భూమాత కోరారు. ఈమేరకు నగరంలోని 17వ డివిజన్ గాడిపల్లిలో కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు. దామోదర్, సోల్తి నరేందర్, జంపాల రాంబాబు, సదానందం, శ్యామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ ఖాయం

ఆత్మకూరు : బీఆర్‌ఎస్ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు ఖాయమని పట్టణ అధ్యక్షుడు పావని రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి ధర్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

సంక్షిప్త సమాచారం

క్రీడలతో మానసికోల్లాసం

నర్సంపేట రూరల్ : క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని నర్సంపేట ఏసీపీ తిరుమల్ అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ టెక్నో స్కూల్‌లో క్రీడలను తిరుమల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నర్సంపేట టౌన్ సీఐ రవి కుమార్, బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

నియామకం

ఖానాపురం : బీఆర్‌ఎస్ మైనార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఖానాపురం గ్రామానికి చెందిన షేక్ నజీర్‌ను నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య తెలిపారు.ఈ మేరకు సోమవారం ఎంపీపీ ప్రకాశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటనర్సయ్యలు నియామక పత్రాన్ని అందజేశారు.

భారత చైతన్య యువజన పార్టీతోనే యువతకు న్యాయం

రాయపర్తి : యువతకు న్యాయం జరగాలంటే భారత చైతన్య యువజన పార్టీనే గెలిపించాలని ఆ పార్టీ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎలిశాల రాజేష్ అన్నారు. సోమవారం రాయపర్తి మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో యువతకు న్యాయం జరగాలంటే చెరుకు రైతు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. భారత చైతన్య యువజన పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు బచ్చల స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నల్లబెల్లి : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎన్నికల బహిరంగ సభలో లంబాడీల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని కించపరిచేవిధంగా వ్యవహరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, లంబాడీలను బహిరంగా క్షమాపణ చెప్పాలని ఎస్టీ సెల్ మండల నాయకుడు గుగులోత్ సమ్మయ్య నాయక్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ గోల్యా నాయక్, రాము నాయక్, భూక్యా శ్రీనివాస్, గుగులోత్ రాజు, గుగులోత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'రైతు వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపాలి'

వర్ధన్నపేట : గ్రీన్ ఫీల్డ్ పేరుతో మోదీ ప్రభుత్వం, ల్యాండ్ పూలింగ్ పేరుతో కేసీఆర్ ప్రభుత్వాలు రైతుల భూములను లాక్కుంటున్నాయని ఈ రెండు పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతి


సతీష్ (ఫైల్)

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సతీష్(45) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. కాగా, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వీరాభిమాని కావడంతో ఎమ్మెల్యే సతీష్ అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు తన సంతాపం తెలిపారు.

మంత్రి పరామర్శ

రాయపర్తి : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన కోల కుమారస్వామిగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఈ క్రమంలో వరంగల్ హాస్పిటల్ చికిత్స చేయించిన క్రమంలో సీరియస్‌గా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించేలా మంత్రి చేయూనందించినట్లు తెలిపారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కొల్లూరి నర్సమ్మ సోమవారం మృతి చెందారు.కాగా, నర్సమ్మ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ ఎలకంటి రాజేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు.

చేయూత

రాయపర్తి : మండలకేంద్రానికి చెందిన జర్నలిస్టు వలబోజు రవీందర్‌చారి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జర్నలిస్టు పరపతి సంఘం సభ్యులు తోటి జర్నలిస్టులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థికసాయంగా అందించారు. జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మాక్ పోలింగ్‌తో అవగాహన

నెక్కొండ : విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన కలిగి ఉండేలా నిర్వహించిన మాక్ పోలింగ్ విద్యార్థులను ఆకట్టుకుందని పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకూబ్‌రెడ్డి అన్నారు. సెయింట్ థెరిసా స్కూల్‌లో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. డైరెక్టర్ చల్లా మమత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.